# దక్షిణం వైపు వాటా

## శృంగార కథా మాలిక

రామలింగం పరిస్థితి కుడితిలో పడ్డ ఎలకలా తయారయ్యింది. 'భార్యను తన కనువుగా మార్చుకొందామని అతి తెలివి ప్రదర్శించబోతే పూర్తిగా బెడిసికొట్టింది. ఇప్పుడామెను తన దారికి కాదు, తన దగ్గరికి తెచ్చుకోవడమే గగనంగా అనిపిస్తోంది.



నిజానికి భార్య వరలక్ష్మి చాలా మంచిది. తనన్నా, పిల్లలన్నా ప్రాణం. తను చిన్నా, చితగా ఉద్యోగాలు చేస్తుండే రోజుల్లో సంపాదన పెద్దగా వుండకపోయినా విసుక్కొనేది కాదు. పెళ్లయి పదిహేనేళ్లు దాటినా ఫలానాది నాకు కొనిపెట్టండి అని ఎప్పుడూ గట్టిగా అడిగి ఎరగదు. పది తెస్తే దానితోనే సంసారం గడుపుకొచ్చేది. పక్కవాళ్లతో పోల్చి చూసుకొని 'ఇది లేదు, అదిలేదు, నా బతుకింతే' అని సణగదు. నాలుగేళ్లగా తనకే సినిమా ఆపరేటరు ఉద్యోగం వచ్చి జీతం కుదుటబడ్డాక కూడా తక్కిన ఆడవాళ్లలాగా 'నాకో పట్టుచీర కొనండి' అని తనకు తానై ఎప్పుడూ అడగలేదు.

తను అడిగేది ఏదైనా వుందంటే – అది పూలొక్కటే. రోజూ కనీసం ఓ గుప్పెడు పూలైనా ఆమె సాయంత్రం తలలో పెట్టుకోవాల్సిందే. అదీ ఆమె కోసం కాదు. తన కోసం. తనకు ఉత్తేజం కలిగించడం కోసం. అవును. వరలక్ష్మికున్న ఒకే ఒక్క వీక్‌నెస్ – సెక్స్. అది బలహీనత అనకూడదేమో, లక్షణం అనాలేమో. పెళ్లయి ఇన్నేళ్లయినా పధ్నాలుగేళ్లదీ, పన్నెండేళ్లదీ ఇద్దరు ఆడపిల్లలు పుట్టుకొచ్చినా రోజూ ఆమెకు పక్కలోనే మొగుడు కావాలి. అదీ రకరకాల భంగిమలలో, విచ్చలవిడి పద్ధతుల్లో.

అలా వున్నప్పుడే ఆమె మొహాన్న ఎప్పుడూ చిరునవ్వు తాండవిస్తూ వుంటుంది. లేని రోజున మొహం కళ తప్పుతుంది. చికాకు పడుతూ, పెడుతూ వుంటుంది. "దీనికేమైనా ప్రత్యేకంగా ఖర్చుపెట్టాలా? దేవుడిచ్చిన అవయవాల్నే వుపయోగించుకొంటే కావలసినంత ఆనందం. బోల్డంత ఖర్చుపెట్టి పత్రికలు కొని చదివినా, కష్టపడి సినిమాలకెళ్లి చూసినా, ఇంత సంతోషం కలుగుతుందా?" అని వాదిస్తుంది.

తనూ ఆమెతో ఏకీభవిస్తాడు. తనదీ అదే పద్ధతి కాబట్టి ఏ ఇబ్బందీ లేకుండా ఇన్నాళ్లూ గడుస్తూ వచ్చింది. తనకి ఆపరేటరు ఉద్యోగం వచ్చాక టైమ్‌టేబుల్‌లో మార్పొచ్చింది. సెకండ్ షో అయి తిరిగొచ్చేసరికి ఓపిక వుండేది కాదు. కాబట్టి మధ్యాహ్నమే కానిచ్చేసేవారు. పిల్లలకి స్కూలు లేనప్పుడు వచ్చేది తంటా. 'దిక్కుమాలిన స్కూలు, ప్రతీ దానికీ సెలవిచ్చేయడమే' అంటూ విసుక్కొనేది వరలక్ష్మి. ఆ రోజు రాత్రి ఎలాగోలా ఓపిక తెచ్చుకొనేవాడు తను. తనూ అర్థం చేసుకొనేది.

ఈ మధ్యే, అర్థం చేసుకోవడం మానేసింది. తను వివరించి చెప్పినా వినిపించుకోవటంలేదు. నిజానికి ఇటువంటివి అనుభవించిన వారికే గానీ

17-1-97, ఆంధ్రజ్యోతి వారపత్రిక

బాసూ ప్రసాద్

తక్కినవారు ఊహించను కూడా ఊహించలేరు. 'అర్నెల్లగా మా హాల్లో బ్లూ ఫిలిమ్స్ వేయడం వలన నా జీవితం దెబ్బతింది' అని ఎవరికైనా చెప్తే నవ్విపోతారు.

అవును. సినిమాహాలు చేతులు మారటంతో వచ్చి పడిందీ పరిస్థితి. హాలు నడపడం కిట్టుబాటుగా లేదంటూ పాత యజమాని అమ్మేశాడు. కొత్తగా కొన్నాయన పద్ధతి వేరు. ఆయన ఇక్కడివాడే. కష్టపడి ఫారిన్‌కెళ్లి, డబ్బుగడించి, పెద్దవాడై అక్కడ చాలా డబ్బున్న కుటుంబంలోని అమ్మాయిని చేసుకొన్నాడు. తిరిగివచ్చి ఇక్కడ స్థిరపడ్డాడు. బూతు సినిమాలు చూపించి డబ్బు చేసుకోవడం తప్పు కాదంటాడు. ఫారిన్‌లో చేయటం లేదా అంటాడు. ఇక్కడ గవర్నమెంటు రూల్సు ప్రజల ఆనందాన్ని హరించి వేస్తున్నాయని, ప్రజల హక్కులు నేలరాస్తున్నాయనీ వాదిస్తాడు. డబ్బుతో ఏ గవర్నమెంటు ఆఫీసరునైనా కొనేయగలనని అహం ప్రదర్శిస్తాడు.

ఆయన ఫారిన్లో వుండగా పోగేసిన అసభ్య సినిమాలన్నీ పట్టుకొచ్చి హాల్లో పెట్టాడు. రోజూ ఎటువంటి సినిమా అయినా సరే మధ్యలో ఓ గంటపాటు వీటిని వేయమన్నాడు. తమందరికీ జీతాలు పెంచాడు పైకి ఎక్కడా అనద్దని. మనం అనాలా? వేలాది మంది జనం చూస్తున్నారు. వాళ్లు వెళ్లి తక్కినవాళ్లకి చెప్పడం, వాళ్లూ రావడం, మళ్లీ మళ్లీ రావడం. అన్ని ఆటలూ హవుస్‌ఫుల్. తామందరికీ బోనస్‌లు. తన కొలీగ్స్ కొంతమంది ఫర్నిచర్ కొన్నారు. తనదా ఎనిమిది వాటాల కాంప్లెక్స్‌లో రెండున్నర గదుల వాటా. కుర్చీలూ, మంచాలూ కొంటే మనుష్యులు మసిలేందుకు చోటుచాలదు. భార్యకు నగ ఏదైనా కొంటానన్నాడు.

వరలక్ష్మి నగ వద్దనేసింది. ఆమె ఎందుకు అలుగుతోందో తనకు తెలుసు. ఈ మధ్య పడక సుఖం అమరటంలేదు. ఏదో వారానికోసారి, పది రోజులకోసారి అదీ మొక్కుబడిగా జరుగుతోంది. "ఈ నగలూ, నాణ్యాలూ నాకెందుకు, నేను కోరుకున్నది నాకు దొరక్కపోయాక? మనసు విరిగిపోయిన మనిషితో కాపురం చేయటం కంటె నరకం ఏముంది? ఇవన్నీ. పైపై వేషాలు. నాకవవసరం" అంది.

నిజానికి తనకు వరలక్ష్మి మీద మనసు విరగలేదు. తన ప్రేమలో ఏ మార్పూ లేదు. మార్పు వచ్చినదల్లా తన శృంగార కలాపాలలోనే. దానికి కారణం రోజూ తను హాలులో చూడవలసి వచ్చే సినిమాలు.

తనకు తెరమీద శృంగారం చూడడం ఇష్టమే. ఆపరేటరుగా మధ్య మధ్యలో సినిమా ఎలాగూ చూస్తుండాలి – సరిగ్గా నడుస్తోందో లేదో చూసుకోవాలి కాబట్టి. కొత్త సినిమా మారగానే శృంగార దృశ్యం వచ్చినప్పుడు మాత్రం తను



కన్నార్పకుండా చూసేవాడు. మర్నాడు వరలక్ష్మికి ఆ విషయం తెలిసిపోయేది. తనను ఆటలు పట్టించేది. చూడగా చూడగా తక్కిన సినిమా మొహం మొత్తేది కానీ ఆ దృశ్యాలు మాత్రం తనకు మొహమొత్తేవి కావు. టైము గుర్తుపెట్టుకొని వచ్చి చూసి వెళ్లేవాడు. అదంతా పాత కథ.

బ్లూ సినిమాలు మొదలుపెట్టిన రోజున చూసి దడుసుకొన్నాడు. 'ఇంత ఇదిగా తెరమీద చూపిస్తారా?' అని. 'దానిలో నటించిన వాళ్లకూ, అది చిత్రీకరించిన వాళ్లకూ ఎంత తెగింపురా బాబూ' అనుకొన్నాడు. అందునా ఫారిన్ వాళ్లేమో బొత్తిగా బరితెగించి వున్నారు. కలలో కూడా మన ఊహకు అందని ప్రదేశాలలో, సన్నివేశాలలో, భంగిమలలో వాళ్లు శృంగారాన్ని అనుభవిస్తూంటే చూసి చాలా ఉద్రేకం పొందాడు.

కానీ అది వారం రోజులే. తర్వాత నుంచీ, అంతటి పచ్చి శృంగారం వెగటు పుట్టడం మొదలెట్టింది. శరీరం మూల మూలలన్నీ వాళ్లు చూపిస్తుంటే అదోలా అనిపించేది. రతి కార్యంలో మునిగి ఒళ్లు మర్చినవేళ ఎబ్బెట్టుగా తోచదు కానీ అటువంటి పనులు ఇంతమందితో కలిసి చూడడం... అబ్బ, అసహ్యంగా వుంది. మామూలు సినిమాలలో ఒకరినొకరు ప్రేమించుకొన్నట్టు గంట సేపు చూపించి మనల్ని నమ్మిస్తారు కాబట్టి వాళ్లు పరవశంతో ఎక్కడ ముద్దాడినా ఫర్వాలేదనిపిస్తుంది. కానీ ఈ సినిమాల్లో పరిచయమైన రెండో నిమిషాన వాళ్లు ఏమేమో చేసేస్తూంటే చూడడానికి చికాకుగా వుంది. 'కానీ చూడకుండా వుండలేడు. చూసి అసహ్యించుకోవడం మానలేడు.'

రోజూ మూడు గంటలపాటు, వారానికి ఏడు రోజులు, నెలకు నాలుగు వారాలు – ఇవే సినిమాలు చూస్తుంటే అతనికి రోత పుట్టుకొచ్చింది. భార్యతో వున్నప్పుడు అవే దృశ్యాలు గుర్తుకొచ్చి అనహనం ఫీలయ్యేవాడు. క్రమంగా భార్యకు దూరంగా వుండడం మొదలెట్టాడు.

ఆమె గోలపెట్టింది. అతనికి మళ్లీ ఎవరితోనైనా సంబంధం ఏర్పడిందేమోనని ఆందోళనపడి రోజూ ఇంట్లో గొడవ చేసేది. ఒకరోజు అన్నీ వివరంగా చెప్పినా ఆమె నమ్మలేదు. చివరికి ఒక నిర్ణయానికి వచ్చాడు. ఆమెకు తెలిసి రావాలంటే తను స్వయంగా ఇవి చూడాలి. రెండు మూడు రోజులు వరుసగా తీసుకెళ్లి చూపిస్తే చాలు. తనమీద అనుమానం పోతుంది. తనకు కూడా శృంగారం మీద యావ చచ్చి తనను మరీ ఇబ్బంది పెట్టకుండా వుంటుంది.

కానీ ఆమెకు చూపించడం ఎలా? సినిమా హాల్లో ఆడవాళ్లు ఎవరూ రారు. ఒక్కత్తీ వస్తే అల్లరయిపోతుంది. మగాడిలా పాంటు, చొక్కా వేసుకొచ్చి సెకండ్ షోకి వచ్చేస్తే ఫర్వాలేదాని ఆలోచించాడు. కానీ ఆమెకు వంపులూ, సొంపులూ ఎక్కువ. మగాడని ఎవడూ అనుకోడు. ఆలోచించగా ఒక అయిడియా వచ్చింది. హాల్లో ఒక బాక్స్ వుంది. పన్నెండు సీట్లు ప్రత్యేకంగా వుంటాయి. తలుపు లోపలి నుంచి వేసుకోవచ్చు. హాలు ఓనర్లు ఫామిలీస్‌తో వచ్చినప్పుడు అక్కడ కూచుని చూస్తారు. సెకండ్ షోకి సాధారణంగా వాళ్లు రారు. అందువల్ల తన భార్యను ఆ టైముకి తీసుకొచ్చి బాక్స్‌లో కూచోబెట్టి లోపల గడియ వేసుకోమంటే సరి. సినిమా అయిపోయేక తనతోబాటు ఇంటికి తీసుకుపోవచ్చు.

వరలక్ష్మి సంకోచిస్తూనే ఒప్పుకొంది. సినిమా అయిపోయేక రిక్షాలో ఇంటికి వెళ్లేటప్పుడు అడిగేడు – "ఎలా వుంది?" అని. ఆమె ఆలోచిస్తున్నట్టుగా కాస్సేపు ఆగి, "మొదటిసారి కదా, బాగానే వుంది" అంది. కానీ మర్నాడు తనను బలవంతపెట్టలేదు, తరువాతి రోజు కూడా. సినిమాకు మళ్లీ రాకపోయినా ఆమె పద్ధతిలో మార్పు వచ్చింది. తనంతట తాను కోరటంలేదు. చేరదీసినప్పుడే దగ్గరకి వస్తోంది. ఇలా రెన్నెళ్లు సాగింది.

తన పథకం పనిచేసినందుకు ఆనందిస్తూండగానే ఒక విషయం తెలిసింది – తను మేట్నీ టైముకి హాలుకి వెళ్లే టైముకీ, పిల్లలు స్కూలు నుంచి తిరిగి వచ్చే టైముకీ మధ్యలో భార్య రోజూ బయటకు వెళ్తోందని. కారు వచ్చి వీధి చివర ఆగుతుందట. ఈమె వెళ్లి కారెక్కుతుందట. రెండు, మూడు గంటల తర్వాత కార్లోనే దిగుతుందట. కాబిన్ రూమ్ తుడిచే కుర్రాడు శంకరం గమనించి చెప్పాడు. తను తరచి, తరచి అడగ్గా ఇంకా చెప్పాడు – ఆ కారు హాలు ఓనరు ప్రతాప్ గారిదేనట. 'ఆయనకీ, మా ఆవిడకీ లింకు ఎలా కుదిరిందిరా?' అని అడిగితే చెప్పాడు–

వరలక్ష్మి సినిమాకు వచ్చిన రోజున ప్రతాప్‌గారు తాగివచ్చి బాక్స్‌లో కూచుంటానన్నారట. వెళ్లి తలుపు తడితే వరలక్ష్మి భయపడి తలుపు తీసిందట. ఆయన కూడా లోపల కూచుని తలుపు వేసేసారట. ఇద్దరూ దూరదూరంగానే కూచుని వుంటారు కానీ ఆ సీనామా వచ్చినప్పుడు ఇద్దరికీ ఉద్రేకం పుట్టి కలిసి వుంటారు. సినిమా పూర్తికాకుండానే ప్రతాప్‌గారు వెళ్లిపోయేరు కాబట్టి హాలులో ఎవరికీ తెలియలేదు. కానీ ఆయన రావటం, వెళ్లడం శంకరం చూశాడు. తర్వాత వరలక్ష్మికీ ఆయనకీ సంబంధం ఏర్పడ్డం వలన బాక్స్‌లో జరిగినది ఊహించుకున్నాడు శంకరం. అతని ఊహ కరక్టేనని తనకీ అనిపించింది.

ఎంత దారుణం! ఇప్పుడేం చేయాలి? తను ప్రతాప్ గారిని ఢీకొనగలడా? ఆయన తనను నాశనం చేసేయగలడు. పోనీ భార్యను అదుపులో పెట్టగలడా? ఆమెకు సుఖాలూ, అంతకంటె ఎక్కువగా శరీర సౌఖ్యం దక్కుతున్నాయి. ప్రతాప్‌ని వదులుతుందా?

కానీ తను ప్రయత్నించాలి. ఎలాగోలా వాళ్లి ద్దర్నీ విడగొట్టాలి. భార్యను తన దగ్గరికి మళ్లీ తెచ్చుకోవాలి. భార్య చెడుతిరుగుళ్లు తిరిగిందని తెలిసినా ఏలుకోక తప్పదు. ఇద్దరు కూతుళ్లను తనెలా పెంచగలడు? అదీ ఇలాటి టైములుండే ఉద్యోగంతో? తను రచ్చకెక్కితే తల్లి ఇలాటిదని తెలిసి, వాళ్లనెవరూ పెళ్లి చేసుకోరు. ఆ జన్మాంతం తనే వాళ్లను పోషించవలసి వస్తుంది. పెళ్లి కాకపోతే వాళ్లు మరోదారి పట్టవచ్చు.

ఇంకో విషయం కూడా వుంది. తను బిస్కెట్ ఫ్యాక్టరీలో పనిచేసే రోజుల్లో కూలిదాన్ని చేరదీసినప్పుడు దాని అన్న ఇంటికొచ్చి గొడవ చేస్తే వరలక్ష్మి తనను వెనకేసుకొచ్చింది. అప్పుడు తను చేసిన పొరబాటే ఇప్పుడు వరలక్ష్మి చేస్తోంది. ఆమె తనను మన్నించినట్టుగానే ఇప్పుడు తనూ ఆమెను మన్నించాలి. కానీ ప్రతాప్‌తో సంబంధం మాత్రం తెగేట్లు చేయాలి. ఎలా?

వరలక్ష్మికి ఆరోజు ప్రతాప్ ప్రవర్తన వింతొ అనిపించింది. అన్యమనస్కంగా వున్నాడు. తనెంత



పూర్వ కాలంలో తపస్సు చేసుకుంటున్న వారిని తపో భంగం చేయడానికి దేవలోకం నుండి రంభ, ఊర్వశి, మేనక మొదలైన వారు భూలోకం వచ్చే వారట! ఇంగ్లాండు లోని లార్డ్స్‌లో పాకిస్తాన్ ఆటగాళ్ళు చాలా తన్మయత్వంతో ఘోరమైన ఆట ఆడుతున్నప్పుడు ప్రేక్షకుల మధ్యలో నుండి ఈ మాయంగన హఠాత్తుగా గుడ్డలిప్పేసి పరుగెత్తికెళ్లింది! అయితే ఈ అక్రమానికి వాసిమ్ అక్రమ్ ఏ మాత్రం చలించలేదు. బిత్తర పోయింది ఫోటోగ్రాఫర్ మాత్రమే!

—మంజూష

కప్పించినా చలనం లేదు. ఇలా ఎప్పుడూ జరగలేదు. ఆరోజు సినిమా హాల్లో తెరమీద జరుగుతున్నది చూసి తనకు తమకం వుట్టి ఆవుకోలేక బయటకు వెళ్లిపోదామని లేచి తలుపు దగ్గరకు వెళుతూ చీకట్లో కనబడక ప్రతాప్ మీద పడిన దగ్గర్నుంచి అతని వరస చూస్తోంది. ఆరోజు అమాంతం అతను తనను ఆక్రమించుకున్నాడు. అక్కడే అన్నీ కానిచ్చేశాడు. అప్పుడే అనుకొంది. తామిద్దరూ ఒకే గూటి పక్షులమని. అతనికీ అదే అనిపించింది. అందుకే మర్నాడు మధ్యాహ్నం నుంచి గెస్టుహవుస్‌లో తనను కలిసే ఏర్పాటు చేశాడు.

ఇన్నాళ్లూ తను శరీర సుఖం వుంటే చాలనుకొనేది, ఏ ఇతర సౌఖ్యాలూ అక్కర్లేదనుకొనేది. కానీ డబ్బు తెచ్చే సౌకర్యాలు అనుభవిస్తూ శృంగారం నెరపితే వుండే మజా తెలిసి వచ్చింది ప్రతాప్‌ను కలిసేకనే. ఆ ఊగే మంచాలపైన, ఆ బాత్‌టబ్ లలో, ఆ అద్దాల గది మధ్యలో ఆ పలచటి తెరల చాటున, శృంగారం నలువుతూంటే – అబ్బ!

అప్పటికీ తవోసారి అడిగేసింది ప్రతాప్‌ని. 'నీకు ఫారిన్ పెళ్లాం వుంది కదా. నాలాటి తక్కువ క్లాసు ఆడది ఎందుకు కావాల్సి వచ్చిందని.' "మా ఆవిడ ఇంగ్లండులో హైక్లాసు కుటుంబం నుంచి వచ్చిన మనిషి 'బూతు మాట వింటేనే మూర్ఛపడిపోవాలి' అని చిన్నప్పట్నుంచి నేర్పే కుటుంబం వాళ్లది. అందువల్ల అంతా లైట్, లైట్‌గానే సాగుతుంది. నాది చిన్నప్పట్నుంచీ బండగా పెరిగిన వ్యవహారం. చదువు అబ్బి, అదృష్టంకొద్దీ ఫారినెళ్లాను కానీ నా టేస్టులన్నీ – ఘాటు కందిపొడి, తాటి తాండ్ర లాటివే. అందుచేత ఆమెతో చప్పచప్పగా అనిపిస్తుంది.

నీతో లింకు కుదిరేకనే నాకు ఉషారు వుట్టుకొచ్చింది. ఫారిన్ విస్కీ కంటే నాటు సారా ఘాటెక్కువ. చార్మినార్ తాగేవాడిది ఫారిన్ సిగరెట్ ఇచ్చి చూడు. స్టైలుకి పదిమందిలో అది తాగినా, ఇంటికొచ్చి ఇది తాగినప్పుడే తృప్తి" అన్నాడు.

మరి అలాటి ప్రతాప్ ఈరోజు ఇలా ఎందుకున్నట్టు? తనమీద మోజు విరిగిందా?

లేదన్నాడు. కళ్లలో నీళ్లు తిరుగుతూండగా కథంతా చెప్పుకొచ్చాడు – "నిన్న మా హాలు మీద రెయిడ్ జరిగింది. బూతు సినిమాలు వేస్తున్నామని చెప్పి హాలు మూసేశారు. బహుశా రేపు నన్ను అరెస్టు చేస్తారు. భయపడక. ఆరోజే బెయిల్‌మీద బయటకొచ్చేస్తానులే. ఇలా జరిగినందుకు చాలా బాధగా వుంది. చాలా జాగ్రత్తలు తీసుకొన్నాను కూడా. కాస్త మామూలు శృంగారం సినిమా రీళ్లు ఓ రెండు పెట్టి వుంచాను. ఎవరైనా చెకింగుకి వస్తున్నారంటే అవి వేయించేవాణ్ణి. ఆఫీసర్లందరికీ డబ్బు తినిపించేవాణ్ణి కాబట్టి ఎప్పుడూ గొడవ రాలేదు.

కానీ ఎవరోకానీ ఆకాశరామన్న ఉత్తరం రాశారు. ఫలానా, ఫలానా సినిమాలు వేస్తున్నారు అని అన్ని వివరాలతో రాశారు.



# జీవితం చెట్టు

జ్ఞాపకాల ఆకులు రాలుతున్న జీవితం చెట్టులో
కొత్త ఊహల చిగుళ్ళ కరచాలనం
చిరుగాలుల సుడిగాలుల
సమ్మేళనాల వేదనలు అనుభూతుల గిలిగింతలు
అలసిన మనుషుల మనసుల్ని
ఆకుల గొడుగు కింద
లాలి పాడి జోల పాడి
నిద్రపుచ్చేది జీవితం చెట్టు
అవసరం వస్తే ఆకులు సైనికులౌతాయి తుపాకులౌతాయి
చివరికి కనురెప్పలై చెట్టును
కనుపాపలా కాపాడుకుంటాయి
పచ్చదనాన్ని నిండా వులుముకొని
వసంతుని స్వాగతిస్తాయి
కోయిల గొంతుకు స్వరాలందిస్తాయి
జీవితాంతం మనిషిని జీవంతో నింపేది జీవితం చెట్టు.

–బాణాల శ్రీనివాసరావు

ఆఫీసర్లు రహస్యంగా వచ్చారు. సినిమాచూసి కేసు బుక్ చేశారు. ఆ సంగతి తెలిసి సినిమాలు మామూలువి వెయ్యమని చెప్పాను కూడా. కానీ ఎవరోగానీ బాక్సులు తారుమారు చేసేశారు.

మా ఆయనే ఆపరేటరు. జాగ్రత్తగా పని చేస్తాడు. కానీ బాక్సుల మీద లేబుల్స్ మార్చేస్తే అతనేం చేయగలడు? పరమ బూతు సినిమా వేసేశాడు పొరబాటున. ఖర్మం చాలక అతనా టైముకి బాత్‌రూమ్‌కి వెళ్లాల్సి వచ్చింది. పావుగంట పోయాక వచ్చి తెరమీద చూస్తే ఈ సినిమా వస్తోంది. ఖంగారుపడి హడావుడిగా ఆపేసి వేరేది వేశాడు. కానీ ఈ లోపే కేసు బుక్ అయింది.

పొద్దున్నే సమన్లు, హాలు మూసేయమని. ఏదో తిమ్మిని బమ్మిచేసి, ఫైన్లు కట్టి ఈ వ్యవహారంలోంచి బయటపడతాననుకో. అది కాదు బాధ. లిండా, అదే నా భార్యకు ఈ బ్లూ సినిమాల వ్యవహారం తెలిసిపోయింది. పేపర్లో చదివి మండిపడింది. ఈ సినిమా హాలు అమ్మేసి లండన్ వెళ్లిపోదామని కూచుంది. 'ఇండియాలో వుంటే ఇలాటి చవకబారు బుద్ధులే వస్తాయి, పిల్లలకు కూడా అబ్బుతాయి' అంటోంది. లండన్ వెళ్లిపోక తప్పదు. మనిద్దరికీ ఎడబాటు తప్పదు" అంటూ బావురుమని ఏడ్చాడు.

సినిమా హాలు ఓనరుగా వేరే మనిషిని చూసి నవ్వుడు రామలింగం తృప్తిగా నవ్వుకున్నాడు. తన జీవితం మళ్లీ కుదుటబడబోతున్నందుకు. 'తనారోజు బాక్సులు మార్చేసి బాత్‌రూమ్ కెళ్లి కూర్చోకపోతే ఇలా జరిగి వుండేదా?' అని అనుకొన్నాడు కూడా. ఆకాశరామన్న ఉత్తరం రాయమని సలహా ఇచ్చినందుకు శంకరానికి థ్యాంక్స్ చెప్పాడు.

ఇదీ రామలింగం కథ. మళ్లీ ఆర్నెల్లకు వచ్చి చూస్తే మరొకరు...